'హైదరాబాద్ ఫిల్మ్ సొసైటీ'ని ఎవరు ఏర్పాటు చేశారు?

జూలై 7 తరువాయి

71. కింది వాక్యాలను పరిశీలించండి.

1. పైడి జైరాజ్ మొత్తం 12 మూకీ చిత్రాల్లో నటించారు
2. పైడి జైరాజ్ 1931లో ప్రారంభమైన టాకీ చిత్రం యుగంలో 'షికారీ' అనే ఉర్దూ సినిమాతో టాకీల్లో ప్రవేశించాడు
3. పైడి జైరాజ్‌కు సినిమా రంగానికి చేసిన సేవకు 1980లో దాదాసాహెబ్ ఫాల్కే అవార్డ్ లభించింది

పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?

ఎ) 1, 2 సరైనవి బి) 2, 3 సరైనది
సి) 3 సరైనది డి) పైవన్నీ సరైనవే

జవాబు : బి

వివరణ – పైడి జైరాజ్ (జననం 28 సెప్టెంబర్, 1909 – 11 ఆగస్టు, 2000) ఒక భారతీయ నటుడు, దర్శకుడు, నిర్మాత. ప్రధానంగా హిందీలో తన రచనలకు ప్రసిద్ధి చెందాడు. టాకీ కాలంలో 1931 నుంచి అతను ఉర్దూ, ఆంగ్ల భాషల్లో నటన షికారీతో ప్రారంభించాడు. వి. శాంతారామ్, అశోక్‌కుమార్, పృథ్వీ రాజ్ కపూర్, మోతీలాల్ మొదలైన వారితో సుమారు రెండు దశాబ్దాల పాటు ప్రముఖ నటుల్లో ఒకరిగా పేరుపొందారు. దాదాపు 170 చలనచిత్రాల్లో విభిన్న పాత్రల్లో నటించారు. అతను నిర్మించిన మోహర్, మాలా, ప్రతిమ, రాజ్‌ఘర్, సాగర్ (1951) వంటి కొన్ని చిత్రాలకు దర్శకత్వం వహించాడు. 1980లో భారతీయ చలనచిత్ర రంగానికి ఆయన చేసిన సేవలకు దేశంలోని చలనచిత్రాల అత్యున్నత పురస్కారం దాదాసాహెబ్ ఫాల్కే అవార్డును అందుకున్నారు. పైడి జైరాజ్ 1931లో టాకీస్ యుగంలో ఉర్దూ చిత్రం షికారితో టాకీస్‌లోకి అడుగుపెట్టారు.

72. కింది వాక్యాలను పరిశీలించండి.

1. నర్సింగరావు దర్శకత్వం వహించిన హరివిల్లు చలన చిత్రం 56వ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఉత్తమ విమర్శనాత్మక చిత్రంగా అవార్డ్ గెలుచుకుంది
2. 1984లో కాంతారావు దర్శకత్వం వహించిన 'రంగుల కళ' చిత్రాన్ని ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో భారతదేశం తరపున స్పెషల్ సెక్షన్‌లో చేర్చారు
3. నర్సింగరావు 1980లో రచించిన మా భూమి చిత్రాన్ని కార్లోని వేరీ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రదర్శించారు
4. కాంతారావు 1988లో దర్శకత్వం వహించిన దాసి, 1990లో మట్టి మనుషులు మాస్కో అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్‌లో డిప్లొమా మెరిట్ అవార్డ్ పొందింది

పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?

ఎ) 1, 2 సరైనది బి) 1, 3 సరైనది
సి) 3 సరైనవి డి) 1, 2, 3, 4 సరైనవే

జవాబు : బి

వివరణ – నర్సింగరావు తెలుగు చలనచిత్ర పరిశ్రమలో నిర్మాత, డైరక్టర్, నటుడిగా సేవలందించారు. ఆయన 4 జాతీయ పురస్కారాలు, 6 అంతర్జాతీయ అవార్డులు, ఆసియన్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో స్పెషల్ జ్యూరీ అవార్డు అందుకున్నారు. స్వస్థలం – ప్రజ్ఞాపూర్, సిద్దిపేట జిల్లా. తెలుగు చలనచిత్ర పరిశ్రమలో తెలుగు స్క్రీన్‌పై నాటి తెలంగాణ పోరాటం, రజాకార్ల వ్యవస్థ దురాగతాలు, తెలంగాణ చరిత్రను చూపించిన మొదటి దర్శకులుగా కీర్తి పొందారు. అనేక పరిశోధనలు 1 డాక్యుమెంటరీ రూపంలో శ్యాం బెనెగల్‌తో కలిసి పనిచేశారు. 1980లో రచించిన 'మా భూమి' చిత్రాన్ని కార్లోవి వేరీ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రదర్శించారు. అంతేకాకుండా కైరో, సిడ్నీ ఫిల్మ్ ఫెస్టివల్స్‌లో ఈ సినిమాకు అవార్డులు లభించాయి. సిఎన్ఎస్ – ఐబీఎన్ 100 ప్రముఖ చిత్రాల్లో ఒకటిగా నిలిచింది. 1988లో ఈయన దర్శకత్వం వహించిన 'దాసి', 1990లో మట్టి మనుషులు మాస్కో అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్‌లో డిప్లొమా మెరిట్ అవార్డ్ పొందింది. మా ఊరు అనే చిత్రానికి మీడియా వేవ్ అవార్డ్, నేషనల్ బెస్ట్ ఫిల్మ్ అవార్డ్, ఆంత్రోపాలజీ లెవల్‌లో ఎంపికయ్యింది.

1984లో నర్సింగరావు దర్శకత్వం వహించిన రంగుల కళ అనే చిత్రాన్ని ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో భారతదేశం తరపున స్పెషల్ సెక్షన్‌లో చేర్చారు. డాక్యుమెంటరీ తెలుగులో ది కార్నివాల్ (1984), ది సిటీ (1985), ఆకృతి – రాక్ ఫార్మేషన్ (1989) వంటివి. ఇంటర్నేషనల్ డాక్యుమెంటరీ ఫిల్మ్ ఫెస్టివల్ ఆమ్‌స్టర్‌డామ్ 2003లో ప్రత్యేక కేటగిరి కింద అవార్డులు గెలుచుకున్నాయి. నర్సింగరావు దర్శకత్వం వహించిన హరివిల్లు చలన చిత్రం 56వ కేన్స్ ఫెస్టివల్‌లో ఉత్తమ విమర్శనాత్మక చిత్రంగా అవార్డ్ గెలుచుకుంది.

73. కింది వాక్యాలను పరిశీలించండి.

1. శ్యాం బెనెగల్ 12 ఏళ్ల వయస్సులో తన తండ్రి ఇచ్చిన కెమెరాతో మొదటి లఘు చిత్రం తీశారు
2. శ్యాం బెనెగల్ 1966–73 మధ్య పుణెలోని ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియాలో పాఠాలు బోధించారు
3. శ్యాం బెనెగల్ మొదటి చిత్రం అంకుర్ (1975) తన సొంత జన్మస్థలమైన తెలంగాణలో చోటు చేసుకున్న నాటి ఆర్థిక, లైంగిక దోపిడీలను ఇతివృత్తంగా తీసుకొని చిత్రించారు
4. శ్యాం బెనెగల్ 14వ, 31వ మాస్కో అంతర్జాతీయ చలన చిత్రోత్సవాలకు జ్యూరీ సభ్యుడిగా కూడా పనిచేశారు

పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?

ఎ) 1, 2 సరైనది బి) 2, 4 సరైనది
సి) 3 సరైనది డి) 1, 2, 4 సరైనవి

జవాబు : డి

వివరణ – శ్యాం బెనెగల్ 1934, డిసెంబర్ 14న బ్రిటిష్ కంటోన్మెంట్ ఆధీనంలో ఉన్న తిరుమలగిరిలో జన్మించారు. తండ్రి శ్రీధర్ బెనెగల్ ఫొటోగ్రాఫర్. శ్యాం బెనెగల్ 12 ఏళ్ల వయస్సులో తండ్రి ఇచ్చిన కెమెరాతో లఘు చిత్రం తీశారు. హైదరాబాద్‌లో 'హైదరాబాద్ ఫిల్మ్ సొసైటీ'ని ఏర్పాటు చేశారు. చిత్రాలపై ఉన్న ఆసక్తితో ఈయన మొదటి డాక్యుమెంటరీ గుజరాతీ భాషలో చిత్రీకరించారు. 1966–73 మధ్య పుణెలోని 'ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా'లో పాఠాలు బోధించారు. ఆ తరువాత అదే సంస్థకు రెండుసార్లు (1980–83, 1989–92) చైర్మన్‌గా పనిచేశారు. ఈ మధ్యకాలంలో చాలా చలనచిత్రాలను రూపొందించారు.

శ్యాం బెనెగల్ మొదటిచిత్రం అంకుర్ 1974 తన సొంత జన్మస్థలం తెలంగాణలో చోటుచేసుకున్న నాటి ఆర్థిక, లైంగిక దోపిడీలను ఇతివృత్తంగా తీసుకొని చిత్రించారు. తన మొదటి చిత్రంతోనే అనతికాలంలో ఖ్యాతి గడించారు. ఈ చిత్రంతోనే ప్రముఖ నటి 'షబానా ఆజ్మీ' చలనచిత్ర రంగానికి పరిచయమయ్యారు. శ్యాం బెనెగల్ 1980–86 సంవత్సరం మధ్యకాలంలో జాతీయ చలనచిత్ర అభివృద్ధి సంస్థకు సంచాలకుడిగా పనిచేశారు. దర్శకత్వం వహించిన మరికొన్ని ప్రముఖ సినిమాలు ఆరోహన్, త్రికాల్, మమ్మో, ది మేకింగ్ ఆఫ్ మహాత్మ, సమర్, హరీ–భరీ, జుబేదా మొదలైనవి. ఈ మధ్యకాలంలో ఈయన దర్శకత్వం వహించిన సినిమాల్లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ (2005), వెల్కమ్ టు సజ్జన్‌పూర్ (2008), వెల్డన్ అబ్బా (2010) వంటివి ప్రముఖమైనవి. శ్యాంబెనెగల్ 14, 31వ మాస్కో అంతర్జాతీయ చలనచిత్రోత్సవాలకు జ్యూరీ సభ్యుడిగా పనిచేశారు.

ఈయన ప్రస్తుతం 'ఫెడరేషన్ ఆఫ్ ఫిల్మ్ సొసైటీస్ ఇన్ ఇండియా'కు అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. ది ఛార్మింగ్ విత్ విజయ్ టెండూల్కర్ (1984), సత్యజిత్ (1988), మార్కెట్ ప్లేస్ (1989) వంటి మూడు ప్రముఖ పుస్తకాలను తాను తీసిన చిత్రాల ఆధారంగా శ్యాం బెనెగల్ రచించారు.

74. కింది వాక్యాలను పరిశీలించండి.

1. సుద్దాల అశోక్ తేజ రాసిన ఠాగూర్ సినిమాలోని నేను సైతం పాటకు 2003లో జాతీయ ఉత్తమ పాటల రచయిత పురస్కారం పొందారు
2. సుద్దాల హనుమంతు నమస్తే అన్న చిత్రంతో తెలుగు సినీతెరకు పరిచయం అయ్యారు

పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?

ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు

జవాబు : ఎ

వివరణ – సుద్దాల అశోక్‌తేజ జనగామ జిల్లా సుద్దాల గ్రామంలో 1954, మే 16న జన్మించారు. తండ్రి సుద్దాల హనుమంతు. అశోక్ తేజ సినిమా కథ, పాటల రచయిత. నమస్తే అన్న చిత్రంతో తెలుగు సినీ తెరకు పరిచయం అయ్యారు. ఈయన రాసిన నేను సైతం పాటకు 2003లో జాతీయ ఉత్తమ పాటల రచయిత పురస్కారం పొందారు. ఈయన తండ్రి అసంపూర్తిగా రచించిన 'వీర తెలంగాణ' అనే యక్షగానాన్ని పూర్తిచేశాడు.

రచనలు – బతుకు పాటలు, వెలుగు రేఖలు

75. విజయశాంతి గురించి కింది వాక్యాలను పరిశీలించండి.

1. ఈమె నటించిన మొదటి సినిమా – కుల్లుక్కులు (తమిళం)
2. ఈమె తెలుగులో నటించిన మొదటి సినిమా కిలాడీ కృష్ణుడు
3. ఈమె తల్లి తెలంగాణ పార్టీని 2005లో స్థాపించింది

పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?

ఎ) 1, 2 సరైనది బి) 2, 3 సరైనది
సి) 3 సరైనది డి) పైవన్నీ సరైనవే

జవాబు : డి

వివరణ – విజయశాంతి ములుగు జిల్లాలోని రామన్నగూడెం ప్రాంతానికి చెందిన సినీ నటి. ఈమె నటించిన మొదటి సినిమా – కుల్లుక్కులు (తమిళం). ఈమె తెలుగులో నటించిన మొదటి సినిమా కిలాడి కృష్ణుడు. ఈమె తల్లి తెలంగాణ పార్టీని 2005లో స్థాపించి, 2009లో మెదక్ ఎంపీగా గెలిచింది.

76. కింది వాక్యాలను పరిశీలించండి.

1. మంజీర నది పరీవాహక ప్రాంతంలో అశ్మక జనపదం ఉన్నతంగా వర్ధిల్లింది
2. బుద్ధుని కాలంలో కోసల వాసి బావరి అశ్మక జనపదానికి వచ్చి గోదావరి నదీ ద్వీపంలో నివసించినట్లు 'సుత్తనిపాతం' అనే గ్రంథం తెలియజేస్తుంది

పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?

ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు

జవాబు : సి

వివరణ – 6వ శతాబ్దానికి చెందిన షోడశ (16) మహాజనపదాల్లో అశ్మక జనపదం ఒకటి. షోడశ మహాజనపదాల్లో దక్షిణాదిలోని ఏకైక జనపదంగా ప్రసిద్ధి చెందిన దీన్ని 'అస్సక' అనే పేరుతో చరిత్రకారులు పిలుస్తారు. ప్రాచీన బౌద్ధగ్రంథం అంగుత్తర నికాయలో కూడా ఇది ఉంది. గోదావరి–కృష్ణానదుల మధ్యలో నేటి తెలంగాణలోని చాలా ప్రాంతం (ఆదిలాబాద్, తూర్పు తెలంగాణ మినహా), నేటి మహారాష్ట్రలో కొంతభాగం అశ్మక జనపదంలో భాగంగా ఉండేవి. (మంజీరా నది పరీవాహక ప్రాంతంలో ఈ జనపదం ఉన్నతంగా వర్ధిల్లింది). పోదన్ దీనికి రాజధానిగా ఉండేది. పోదన్ లేదా పొడన్యాపురంగా పిలిచే నాటి రాజధాని నేటి బోధన్ పట్టణంగా చరిత్రకారులు నిర్ధారించారు. వాయుపురాణంలో కూడా అశ్మక రాజులను వివరించారు. బుద్ధుని సమకాలికుడైన సుజాతుడు పోదన్ పాలకుడిగా ఉన్నట్లు బౌద్ధ వాంఙ్మయం తెలియజేస్తుంది. బుద్ధుని కాలంలో కోసల వాసి బావరి అశ్మక జనపదానికి వచ్చే గోదావరి నదీ ద్వీపంలో నివసించినట్లు 'సుత్తనిపాతం' గ్రంథం తెలియజేస్తుంది.

డీఎస్సీ, గ్రూప్స్ ప్రత్యేకం
ఉద్యమ చరిత్ర

దొమ్మటి తిరుపతి
ఫ్యాకల్టీ,
ఎస్ జే ట్యుటోరియల్స్

విద్య, ఉద్యోగ సమాచారం

ఆర్మ్‌డ్ ఫోర్సెస్‌లో..

ఆర్మ్‌డ్ ఫోర్సెస్ మెడికల్ సర్వీసెస్‌లో షార్ట్ సర్వీస్ కమిషన్ మెడికల్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 450
- **పోస్టులు:** మెడికల్ ఆఫీసర్
- వీటిలో పురుషులు–338, మహిళలు–112
- **అర్హతలు:** ఎంబీబీఎస్, పీజీ ఉత్తీర్ణత
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** ఆగస్టు 4
- **వెబ్‌సైట్:** https://amcsscentry.org

ఎన్ఐడీలో..

ఏపీలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజైన్ (ఎన్ఐడీ)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 35
- **పోస్టులు:** ప్రిన్సిపల్ డిజైనర్, ఫ్యాకల్టీ, డిప్యూటీ రిజిస్ట్రార్, ఏవో, అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్ తదితరాలు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** ఎంప్లాయ్‌మెంట్ న్యూస్‌లో ప్రకటన విడుదలైన 30 రోజుల్లో చేసుకోవాలి
- **వెబ్‌సైట్:** www.nid.ac.in

ఆర్మీ కాలేజీలో...

సికింద్రాబాద్‌లోని ఆర్మీ ఆఫ్ డెంటల్ సైన్సెస్‌లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **పోస్టులు:** అసిస్టెంట్/ఎల్‌డీసీ, రిసెప్షనిస్ట్, అటెండెంట్, డెంటల్ టెక్నీషియన్
- అర్హతలు, ఎంపిక తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- **దరఖాస్తు:** వెబ్‌సైట్‌లో
- **చివరితేదీ:** జూలై 30
- **వెబ్‌సైట్:** https://www.acds.co.in

ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- డీఎస్సీ: విద్యాదృక్పథకాలు, పోటీపరీక్షల ప్రత్యేకం : కరెంట్‌అఫైర్స్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

ఓరుగల్లులో ఎన్ని కులాల ప్రజలున్నారని 'క్రీడాభిరామం' తెలియజేసింది?

జూలై 9 తరువాయి

27. జతపరచండి.

ఎ. ఆదిత్య ఆలయం
1. మొదటి బద్దెగుడు
బి. భీమేశ్వర ఆలయం
2. పెద్ద నార్య
సి. శుభదామ జైనాలయం
3. రెండో అరికేసరి
డి. నాగేశ్వర ఆలయం
4. రెండో బద్దెగుడు

1) ఎ–2, బి–1, సి–4, డి–3
2) ఎ–4, బి–3, సి–2, డి–1
3) ఎ–1, బి–2, సి–3, డి–4
4) ఎ–3, బి–4, సి–2, డి–1

28. జతపరచండి.

ఎ. బీరగుహుడు
1. పర్భణీ శాసనం
బి. మొదటి అరికేసరి
2. కొల్లి పర శాసనం
సి. రెండో అరికేసరి
3. వేములవాడ శాసనం
డి. మూడో అరికేసరి
4. కురువ గట్టు శాసనం

1) ఎ–1, బి–2, సి–3, డి–4
2) ఎ–4, బి–3, సి–2, డి–1
3) ఎ–2, బి–3, సి–1, డి–4
4) ఎ–4, బి–2, సి–3, డి–1

29. మొదటి అరికేసరి గురించి కింది వాటిలో సరికాని దాన్ని గుర్తించండి.

ఎ. ఇతను పర్భణీ శాసనం వేశాడు
బి. వెంకీ చాళుక్యరాజు నాలుగో విష్ణువర్ధనుడిని, కళింగ రాజును ఓడించాడు
సి. రాజధానిని పొదన నుంచి వేములవాడకు మార్చాడు
డి. త్రిభువన మల్ల, రజత్రినేత్ర, సమస్త లోకాశ్రయ, సాహస రాయ అనే బిరుదులు ఉన్నాయి

1) బి 2) ఎ
3) ఎ, బి, డి 4) ఎ, సి

30. కింద పేర్కొన్న దేవాలయాలు వాటిని నిర్మించిన పాలకులకు సంబంధించి సరికాని దాన్ని గుర్తించండి.

ఎ. వీరకమల అనే జైన ఆలయం, పోవలేశ్వర అనే శివాలయాన్ని మొదట మేడరాజు నిర్మించాడు
బి. వర్ధమానపురంలో గుండేశ్వరాలయాన్ని కుప్పాంబిక నిర్మించింది
సి. ఇనుగుర్తిలో వేణుగోపాల స్వామి ఆలయాన్ని మైలాంబ నిర్మించింది
డి. వర్ధమానపురంలో బుద్ధేశ్వరాలయాన్ని గోనబుద్ధారెడ్డి నిర్మించాడు

1) ఎ 2) ఎ, బి
3) ఎ, బి, సి 4) డి

31. జతపరచండి.

ఎ. జల్వణుడు 1. సూక్తిముక్తావళి
బి. విద్దనాచార్యులు
2. ప్రమేయ చర్చామృతం
సి. హేమాద్రి
3. వ్రత ఖండం
డి. అగస్త్యుడు
4. నట కీర్తి కౌముది

1) ఎ–4, బి–3, సి–2, డి–1
2) ఎ–4, బి–1, సి–2, డి–3
3) ఎ–2, బి–1, సి–4, డి–3
4) ఎ–1, బి–2, సి–3, డి–4

32. కింది వాటిలో సరికాని వివరణ గుర్తించండి.

1) కాకతీయులు రాష్ట్ర కూటులకు సామంతులు
2) యాదవులు కాకతీయుల రాజ్యంపై దండయాత్ర చేశారు
3) కాకతీయులు పాండ్యులతో పోరాడారు
4) తెలుగుభాష మాట్లాడే ప్రాంతాలన్నీ కాకతీయుల ఆధీనంలో ఉండేవి

33. జతపరచండి.

ఎ. శాతవాహనులు 1. మాన్య ఖేట
బి. రాష్ట్ర కూటులు 2. హనుమకొండ
సి. వాకాటకులు 3. కోటిలింగాల
డి. కాకతీయులు 4. వత్సగుల్మ

1) ఎ–4, బి–2, సి–3, డి–1
2) ఎ–4, బి–3, సి–2, డి–1
3) ఎ–3, బి–1, సి–4, డి–2
4) ఎ–1, బి–2, సి–3, డి–4

34. తోరణ, నంది, మదనికాస్ అనేవి ఎవరి కాలంనాటి శిల్ప కళా తోరణులు?

1) చోళ 2) కాకతీయ
3) శాతవాహనులు 4) పాండ్య

35. సరికాని జతను గుర్తించండి.

1) బయ్యారం చెరువు శాసనం – వేదాంబ
2) మోటుపల్లి శాసనం – గణపతి దేవుడు
3) హనుమకొండ శాసనం – రుద్రమదేవి
4) బలంపేట శాసనం – రేచర్ల రుద్రుడు

36. కాకతీయుల కాలం నాటి దేవాలయ నిర్మాణాల గురించి సరైనవి గుర్తించండి.

ఎ. పంచకూటాలయల్లో శివుడు, విష్ణువు సూర్యుడితో పాటు వినాయకుడు, దుర్గా మాతకు గర్భగుడులు ఉంటాయి
బి. త్రికూటాలయాల్లో శివుడు, విష్ణువు, సూర్యుడికి గర్భగుడులు ఉంటాయి
సి. ఐదు మంది దేవుళ్లను పూజించే ఆచారాన్ని పంచాయతన పూజ అంటారు. దీన్ని కుమారిల భట్టు ప్రవేశపెట్టాడు
డి. కాకతీయులు త్రికూటాలయాలు, పంచకూట ఆలయాలను నిర్మించారు

1) ఎ, సి, డి 2) బి, సి, డి
3) ఎ, బి, సి 4) పైవన్నీ సరైనవే

37. కాకతీయుల కాలం నాటి వీరశైవ శాఖ గురించి సరైనవి గుర్తించండి.

ఎ. వీరశైవ శాఖ స్థాపకుడు కర్ణాటకకు చెందిన బసవన్న
బి. సంస్కృత భాషలో అనేక రచనలను రచించాడు
సి. ఇతను గొప్ప అభ్యుదయ విప్లవ భావాలు కలిగిన సంస్కర్త
డి. ఇతను కాలాచూరి రాజు బిజ్జలకు ప్రధానిగా పనిచేశాడు

1) బి, సి, డి 2) ఎ, సి, డి
3) ఎ, బి, సి 4) పైవన్నీ

38. జతపరచండి.

ఎ. ఓరుగల్లు 1. వజ్రాలు
బి. నిర్మల్ 2. తివాచీలు
సి. గోల్కొండ 3. ఆయుధాలు
డి. మచిలీపట్నం 4. మస్లిన్ వస్త్రాలు

1) ఎ–4, బి–3, సి–2, డి–1
2) ఎ–4, బి–2, సి–1, డి–3
3) ఎ–2, బి–3, సి–1, డి–4
4) ఎ–1, బి–2, సి–3, డి–4

39. కాకతీయుల వంశంలో కాకతీ అనే పదానికి అర్థం ఏమిటి?

1) నంది 2) గుమ్మడి(కూష్మాండం)
3) వృక్షం 4) వరాహం

40. జతపరచండి.

ఎ. వస్త్ర రక్షక
1. వస్త్రాలకు రంగులు వేసేవారు
బి. వస్త్ర భేదకులు 2. నేత వారు
సి. దేవాంగులు 3. దర్జీలు
డి. తంతు వాయ 4. దారం తీసేవారు

1) ఎ–3, బి–1, సి–4, డి–2
2) ఎ–4, బి–3, సి–2, డి–1
3) ఎ–1, బి–2, సి–3, డి–4
4) ఎ–1, బి–2, సి–4, డి–3

41. కాకతీయుల కాలం నాటి సామాజిక వ్యవస్థ గురించి సరైన వాటిని గుర్తించండి.

ఎ. సంప్రదాయ వివాహాలతో పాటు అనులోమ, ప్రతిలోమ వివాహాలు కొనసాగాయి
బి. బాల్య వివాహాలు, సతి, వ్యభిచారం మొదలైనవి లేవు
సి. వివాహ సమయాల్లో అరణం (వరకట్నం) ఉంకువ (కన్యాశుల్కం) సంప్రదాయాలు ఉండేవి
డి. కులవివక్షకు వ్యతిరేకంగా వీరశైవం, వీర వైష్ణవం, శ్రీ వైష్ణవ శాఖలు పోరాడాయి

గ్రూప్స్ ప్రత్యేకం
ప్రాచీన తెలంగాణ చరిత్ర

1) ఎ, సి, డి 2) ఎ, బి, సి
3) బి, సి, డి 4) పైవన్నీ

42. కింది వాటిలో సరైన వాక్యాలను గుర్తించండి.

ఎ. కాకతీయుల కాలంలో చెరువులను సప్త సంతానంలో భాగంగా పరిగణించారు
బి. చెరువుల నిర్వహణకు దశబంద అనే అధికారులను నియమించారు
సి. కాకతీయులు గొలుసుకట్టు చెరువులను అధికంగా నిర్మించారు
డి. ఒక చెరువు నిండిన తరువాత నీరు మరో చెరువులోకి పోవడం వీటి ప్రత్యేకత

1) ఎ, బి, డి 2) బి, సి, డి
3) ఎ, బి, సి 4) పైవన్నీ

43. కాకతీయుల కాలంనాటి సామాజిక వ్యవస్థ గురించి సరైనవి గుర్తించండి.

ఎ. ఓరుగల్లులో 27 కులాల ప్రజలు ఉన్నారని క్రీడాభిరామం తెలియజేస్తుంది
బి. శూద్ర కులాలకు చెందిన కుల సంఘాలను సమయం అనేవారు
సి. బ్రాహ్మణుల కుల సంఘాలను మహాజన అని వ్యవహరించారు
డి. ఒక కుల సంఘాలను నరకం అని పిలిచేవారు

1) ఎ, సి, డి 2) బి, డి
3) ఎ, బి, సి 4) పైవన్నీ సరైనవే

44. కాకతీయుల న్యాయ పాలన గురించి సరైనవి గుర్తించండి.

ఎ. కాకతీయుల కాలంలో న్యాయపాలనకు మూలం యాజ్ఞవల్క్య స్మృతి, విజ్ఞానేశ్వరీయం
బి. న్యాయమూర్తులను ముద్రిత, ప్రాడ్వివాక్కులు అనేవారు
సి. ప్రతిష్టిత, అప్రష్టిత అని రెండు రకాల న్యాయస్థానాలు ఉండేవి
డి. వివాదాల్లో కీలకపాత్రను పోషించిన కుల సంఘాలను సమయసభలు అనేవారు

1) బి, సి, డి 2) ఎ, బి, సి
3) ఎ, బి, డి 4) పైవన్నీ సరైనవే

45. కాకతీయుల రెవెన్యూ పాలన గురించి కింది వాటిలో సరైనవి గుర్తించండి.

ఎ. కౌలుదారులు రాజుకు పండిన పంటలో అర్ధభాగం రాజుకు చెల్లించడాన్ని అడపగట్టు అంటారు
బి. భూమిశిస్తును ధాన్య రూపంలో చెల్లిస్తే పుట్టి కుంచం, ధన రూపంలో చెల్లిస్తే పుట్టి మడలు అనేవారు
సి. రాజు ఆధీనంలోని భూములను రాచపొలం అంటారు
డి. నిర్ణీత భూమిలో పండే పంటను పహండి అనేవారు

1) ఎ, బి, సి 2) సి, డి, ఎ
3) ఎ, సి, డి 4) పైవన్నీ సరైనవే

46. కింది వాటిలో సరికాని జతను గుర్తించండి.

1) నీతి సారం – రేచర్ల రుద్రుడు
2) నృత్య రత్నావళి – జాయపసేనాని
3) నీతిశాస్త్ర ముక్తావళి – బద్దెన
4) ప్రతాపరుద్ర యశోభూషణం – విద్యా నాథుడు

47. కింది శాసనాలు అవి ప్రధానంగా అందిస్తున్న సమాచారాన్ని జతపరచండి.

ఎ. మోటుపల్లి శాసనం
1. రెండో ప్రోలరాజు మరణం
బి. చందుపట్ల శాసనం
2. రుద్రమదేవి మరణం
సి. ద్రాక్షారామ శాసనం
3. వ్యాపార, వాణిజ్య సమాచారం
డి. త్రిపురాంతక శాసనం
4. కాయస్త అంబదేవుడి విజయాలు

1) ఎ–4, బి–3, సి–2, డి–1
2) ఎ–1, బి–2, సి–3, డి–4
3) ఎ–3, బి–4, సి–1, డి–2
4) ఎ–3, బి–2, సి–1, డి–4

48. కాకతీయుల నాయంకర విధానం గురించి సరైన వాక్యాలను గుర్తించండి.

ఎ. ఈ వ్యవస్థను రుద్రమదేవి ప్రవేశపెట్టింది. దీనికి రేచర్ల ప్రసాదిత్యుడు సహకరించాడు
బి. ఏకామ్రనాథుడు ప్రతాపరుద్ర చరిత్ర ప్రకారం కాకతీయ రాజ్యంలో 77 మంది నాయంకరులు ఉండేవారు
సి. ఈ వ్యవస్థలను ఢిల్లీ సుల్తానుల ఇఖ్తా, మొగల్ కాలం నాటి జాగీర్ వ్యవస్థతో పోల్చవచ్చు
డి. నాయంకరుల జీతభత్యాలను ధన రూపంలో చెల్లించేవారు

1) ఎ, బి, డి 2) బి, సి, డి
3) ఎ, బి, సి 4) పైవన్నీ సరైనవే

49. కాకతీయులు గ్రామపాలనలో ప్రవేశపెట్టిన ఆయగార పద్ధతి గురించి సరైన వాక్యాలను గుర్తించండి.

ఎ. ప్రభుత్వం వీరి సేవలకు అగ్రహారాలనే భూములను కేటాయించింది
బి. ఈ పద్ధతినే కుతుబ్‌షాహీల కాలంలో బార బలూత, ఉత్తర భారతదేశంలో జజమని పద్ధతి అంటారు
సి. వీరు గ్రామస్థులకు వస్తు సేవలు అందిస్తారు. ప్రతిగా సంవత్సరానికి కొంత ధాన్యాన్ని పొందుతారు
డి. ప్రతిగ్రామానికి 12 మంది ఆయగార్లు అనే సేవకులను నియమించారు

1) బి, సి, డి 2) ఎ, బి, సి
3) ఎ, బి, డి 4) పైవన్నీ సరైనవే

50. కింది వాటిలో సరికానిదాన్ని గుర్తించండి.

1) అప్పనం అనేది రాజుకు కానుకల రూపంలో చెల్లించేది
2) ఆలం అనేది ఇంటి పన్ను
3) అడ్డుపట్ట అనేది సంతలో వ్యాపారస్తులపై విధించే పన్ను
4) అంతరాయం అనేది పోక తోటలపైన విధించే పన్ను

జవాబులు

27.1	28.4	29.2	30.4
31.4	32.4	33.3	34.2
35.1	36.4	37.2	38.3
39.2	40.1	41.1	42.4
43.3	44.4	45.1	46.1
47.4	48.3	49.1	50.2

డా.మంతెన రవికుమార్
విషయనిపుణులు
ఆలూర్,నిజామాబాద్